## మహా ఇసుక మాఫియా వెనుక మనోళ్ళు

ప్రధానంగా తెలంగాణ వైపు ఉన్న ఇసుక వనరుల దోపిడికి లోకల్ ఇసుక మాఫియానే కారణమని స్థానికులు చెబుతున్నారు. సరిహద్దులను చెరిపివేస్తూ బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో విస్తరించిన ఇసుకను తవ్వేసి అక్రమంగా తరలిస్తుంటే స్థానికంగా లీడర్లు అడ్డు చెప్పకపోవడం వెనుక వారి అభయహస్తం కూడా ఉందని చర్చ జరుగుతుంది. ఇసుక మహారాష్ట్ర మీదుగా తెలంగాణ, తెలంగాణ ఇసుక మహారాష్ట్ర, కర్ణాటకకు తరలడం వెనుక లోకల్ ఇసుక మాఫియానే ఉందని అందుకే ఇక్కడ రెవెన్యూ, పోలీసు శాఖలు వారిపై చర్యలు తీసుకోవడం లేదని బోధన్, బాన్సువాడ నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పుడు బీఆర్ఎస్ హయంలో ఇసుక తవ్వకాలు చేసిన వారే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారే ఇసుక తవ్వకాలను తమ గుప్పిట ఉంచుకుని దందా చేస్తున్నారని చెప్పాలి.

## హెల్త్ కార్డు కోసం ఉద్యోగుల అభిప్రాయానికి విరుద్ధంగా జీతం మినహాయించడం సరికాదు

పెండింగ్ డి ఎ లలో వెంటనే మూడు డీఏలు ప్రకటించాలి. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాలకే కాకుండా ఇతర సంఘాల నాయకులను ట్రస్టులో సభ్యులుగా నియమించాలి అని కోరారు. మోడల్ స్కూల్,కేజీబీవీ,రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు కూడా హెల్త్ కార్డ్స్ వర్తింప చేసి, సిపిఎస్ విధానం రద్దు పరిచి ఓ పి ఎస్ అమలుపరచాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రత్నాకర్ రావు,నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చన్న,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు,ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం,నాగేశ్వరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీల సమక్షంలో వృద్ధులకు కళ్యాణం

**ప్రేమ వివాహం అనుకుంటే పప్పులో కలిసినట్లే**

**వృద్ధ దంపతులకు షష్టిపూర్తి**

**ఎవరికి తోచిన ఖర్చు వారు పెట్టుకొని**

**అన్నదానంతో సహా అన్ని చేశారు**





భీమ్ గల్, బతుకమ్మ :రోజువారి కూలీ పని చేయడానికి ఉపాధి పనికి వెళ్లే వృద్ధాదంపతులకు అక్కడ పని చేసే కూలిలంతా కలిసి ఉపాధి క్షేత్రంలో కళ్యాణం చేసిన ఘటన మండలంలోని పురానిపేట్ లో జరిగింది. ఉపాధి పని ఏంటి, కూలీలు, కళ్యాణం ఏంటి, ప్రేమ వివాహమా అని మీరు అనుకుంటే పప్పులో కలిసినట్లే. ఉపాధి పని చేయడానికి వచ్చే గ్రామానికి చెందిన తోట చిన్న రాజన్న, నర్సు దంపతులకు వివాహమై 60 సంవత్సరాలు గడిసిపోయిందని తెల్సుకొన్న గ్రామ ఉపాధి కూలిలంతా కలిసి షష్టిపూర్తిని వైభంగా జరిపించారు. ఇందుకు కూలీలు, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు అంతా సొంతగా ఖర్చు చేసి ఈ కల్యాణ క్రతువును హిందు సంప్రదాయాలతో జరిపించారు. కొత్త బట్టలు, బాసింగాలు, జిలకర బెల్లం, మంగళ్యాధారణతో సహా కుడుపు భోజనం పెట్టారు. దప్పు వాయిద్యాలు మొగుతుండగా వృద్ధ దంపతులొకరినొకరితో పూలదండాలు మరచిపించారు. ఒకరి తలపై ఒకరితో జిలకర బెల్లం పెట్టించి, మంగళ్యధారణ చేయించి ఉపాధి పని క్షేత్రమే కార్యస్థలంగా వృద్ధ దంపతులకు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా కూలీలందరికి ఉపాధి పని వద్దే అన్నదానం చేశారు. ఈ వినూత్న ఘటన సోషల్ మీడియాలో గిరా గిరా చెక్కర్లు కొడుతోంది.





# రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ విధి విధానాలు అందుబాటులోకి తెస్తాం



. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయ డం జరిగింది శ్రీరామ్ చక్రవర్తిప టేల్ ఉద్ఘాటించారు . కాపులకు అందు బాటులో ఉన్న రెండు ఎక రాల వారి వసతి గృహాలకు ఇచ్చేం దుకు సిద్ధంగా ఉండమన్నారు జిల్లా లోని ఆయా సంఘాల ప్రతినిధులు దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి ప్రతి పాదనలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పా ల్గొన్న జిల్లా మున్నూరు కాపు సం ఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ కాపు సోదరులు కుటుంబ అభ్యు న్నతికి జిల్లా కమిటీ ఎల్లప్పు డూ సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. కాపు విద్యా ర్థులు అందరూ రాణించి వివిధ స్థాయి లో ప్రభు త్వ, ఐఏ ఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ ఐఎఫ్ఎస్సి తదితర కోర్సుల్లో చేరి ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెయి న్స్ పరీక్షలు అభ్యసించడానికి జిల్లా సంఘంకమిటీ సభ్యులతో సంప్ర దించి ఆర్థిక సహాయాన్ని అందజేస్తా మన్నారు.

కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా మున్నూరు కాపు ప్రభు త్వ ఉద్యోగుల,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమసంఘం అధ్యక్షుడు తోట రాజశేఖర్, ప్రధానకార్యదర్శి డాక్టర్ అబ్బాపూర్ రవీందర్ ప్రతిభ అవార్డ్స్ నివేదిక సమర్పించారు. సమావేశం అనంతరం ప్రతిభా పురస్కారాలు ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ పీజీ సెట్ క్రీడల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రం తో గోల్డ్ మెడల్ శాలువాతో సత్కరించడం జరిగింది ముందుగా రెంజర్ల జిగి షా పటేల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి నందుకు ఘనంగా సత్క రించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో తన పాటలతో మంత్ర ముగ్దులు చేసిన సిర్పలింగంఅర్షపల్లి ని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ రూ. 50,000 నగదు తో సత్కరించారు.

# మ్యాచ్ఫిక్సింగ్.. కరెప్షన్ .. పొల్యూషన్ లేని తెలంగాణ కోసంపోరాడుతాం

**తెలంగాణరక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



సంగారెడ్డి,బతుకమ్మ: పటాన్ చెరువులో ఒక మాట చెబితే దేశం మొత్తం వింటుంది అంటారు. పటాన్ చెరువుఅంటేనే పొల్యూషన్ అనే మాదిరిగా తయారు చేశారు. తెలంగాణ రక్షణ సేన మ్యాచ్ ఫిక్సింగ్.. కరెప్షన్ .. పొల్యూషన్ లేని తెలంగాణ కోసం పోరాడుతుందనిటిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం పటాన్ చెరువులో డాక్టర్ బీ ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ... ఇక్కడపొల్యూషన్ తగ్గించడానికి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయడం లేదు అన్నారు. ఇక్కడనుంచి పరిశ్రమలు తరలించాలని చెబుతున్నారు. కానీ ప్రజల ఉపాధి గురించి ఆలోచించడంలేదు అని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్ ఇది. కానీ 30ఏళ్లుగా పొలుష్యన్ తో నిండిపోయింది. నక్క వాగులో చేరిన వ్యర్థాలతో మంజీరా నది కూడాకాలుష్యం బారిన పడింది అని అన్నారు. భూమి లో కిలోమీటర్ వరకు పొలుష్యన్ ఉన్నపరిస్థితి. బిల్డింగ్ కట్టాలన్న, బోర్ వేయాలన్న, పంట పండించుకోవాలని ఇబ్బంది పడే పరిస్థితి ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణవనరులు, భూములు కాపాడుకోవటానికి తెలంగాణ రక్షణ సేనపుట్టిందన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో తెలియదు. ఆయన ఆర్థికవనరులు మాత్రం భారీగా పెరిగాయి. ప్రజలకు మాత్రం ఒరిగిందేమీ లేదు. అక్కడున్న



బీజేపీఎంపీ కూడా ఎమ్మెల్యే తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారు. ఆయన కోసం వచ్చి ఓటు వేసివెళ్లాడు అని గుర్తు చేశారు. కబ్జాదారులు పట్టపగలే స్కూల్ ను బుల్డోజర్ పెట్టికూలగొట్టారు. అన్ని పార్టీల



సహకారం లేకుండా ఇది సాధ్యమా? ప్రజలు తిరగబడి వరకు కలెక్టర్ కూడా స్పందించలేదు అని కవిత అన్నారు. కరెప్షన్, మ్యాచ్ ఫిక్సింగ్, పొల్యూషన్ లేని తెలంగాణ కావాలి. వాటికి కోసం ఎలా ముందుకు పోవాలో, యువత కొత్త ఉద్యోగాలు ఎలా కల్పించాలో దానిపై మనంఆలోచన చేద్దాం అన్నారు. పటాన్ చెరువులో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు ఈ ప్రాంతమంతాపొలుష్యన్ మయమైన పట్టించుకోని ప్రభుత్వం మ్యాచ్ ఫిక్సింగ్, కరెప్షన్, పొల్యూషన్ లేని తెలంగాణ కోసం పోరాడుతాం అన్నారు